# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

## The Bombay Andhra Mahasabha & Gymkhana

డిసెంబరు - 2011

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల ..

# దర్పణం

సభ్యులందరికి

నూతన సంవత్సరం

సంక్రాంతి

మరియు

గణతంత్ర దినోత్సవ

శుభాకాంక్షలు





# S.V. CLASSES

SINCE : 1985

*(The Scholar's Classes)*



నూతన సంవత్సర, సంక్రాంతి మరియు

గణతంత్ర్య దినోత్సవ

శుభాకాంక్షలు...

Principal : Sahadev G. Bhoga

**ADMISSIONS CLOSED FOR**

## XII SCIENCE 2012-13

## X (S.S.C.) Vaction cum Regular Batch

**NOW ADMISSIONS ARE AVAILABLE FOR**

## X (S.S.C.) REGULAR BATCH

Commencing from 1st June,2012

## Inauguration Of New Administration Office

## On : 26th January, 2012

At : 121/1, B.D.D. Chawls, S.S. Amrutwar marg, Worli, Mumbai - 18,

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
# The Bombay Andhra Mahasabha & Gymkhana
**10-C, Lakhamsi Napoo Road, Dadar (E), Mumbai - 400014. Tel. 24144377 / 24144388, Fax: 24119832.**



*సారథ్యం*
**పోతు రాజారాం**

*సంపాదకులు*
**కె. బాబురావు**

*సమన్వయ సంపాదకులు*
**నడిమెట్ల యెల్లప్ప**
**గుంటుక పరుశురాం**

*సహ సంపాదకులు*
**కొంకల థామస్ రెడ్డి**
**బడుగు విశ్వనాథ్**
**జి. గంగారాజం**


## మా మాట

***ఎందరో మహానుభావులు మన మహాసభ సభ్యులు,***
***అందరికీ వందనాలు !***
**నూతన సంవత్సర శుభాకాంక్షలు....**

అందరూ ఎదురుచూసే నూతన సంవత్సరం రానే వచ్చింది.

యావత్ప్రపంచంలో ఎన్నో వింతలు విడ్డూరాలు విస్మయాలు జరిగాయి. అన్నింటికీ వీడ్కోలు చెప్పే సమయం ఆసన్నమయింది.

మన మహాసభలో కూడా ఎన్నో వింతలు విడ్డూరాలు జరిగాయి. అన్ని ఒడుదుడుకులను తట్టుకుని ముందుకు సాగుతోంది మహాసభ. ఇది మీ అందరి సహాయసహకారాల వల్ల సాధ్యమయింది.

మన మహాసభకి కూడా మంచి రోజులు వచ్చాయని చెప్పవచ్చును. మా కొత్త కార్యవర్గం ఎంతో సమయాన్ని సభ కార్యక్రమాలపట్ల కేటాయించి కావలసిన విధంగా తోడ్పడుతున్నది. మహాసభ ప్రాంగణం లోని మంచినీటి మరియు మురుగు నీటి పారుదల వ్యవస్థలోని అవస్థలను గ్రహించి ఇదొక ముఖ్య కార్యక్రమంగా మా నూతన కార్యవర్గం చేపట్టింది. ఈ బృహత్కార్యానికి తమవంతు సహాయ సహకారాలనందించిన మన స్థానిక ఎమ్.ఎల్.ఏ శ్రీ కాళిదాసు కోళంబ్కర్ గారు ఎంతైనా శ్లాఘనీయులు. దీనికి సంబంధించిన వివరాలు ఈ “దర్పణం” ద్వారా మీకు సమర్పిస్తున్నాము. కొన్ని సంకేతిక కారణాల వల్ల ఈ సంచికను అలస్యంగా అందిస్తున్నందుకు చింతిస్తున్నాం. ఈ నూతన సంవత్సరంలో అందరికి శుభం జయం కలగాలని ఆశిస్తూ...

***సంక్రాంతి శుభాకాంక్షలతో...***

*సంపాదకులు*
కె. బాబురావు

# సభ్యులందరికీ - 2012
## నూతన సంవత్సర మరియు సంక్రాంతి

# శుభాకాంక్షలు

అందజేస్తున్న మీ


## BOARD OF TRUSTEES

**L.Venkateswara Rao**
Chairman : BOT

**Kottapalli Ramesh Babu**
Secretary : BOT

**Tatikonda Bhumeshwar**
Trustee

**Dr. V. Chandrasekhar**
Trustee

**Moola Siddhareddy**
Trustee

**Pothu Rajaram**
Ex-Officio - Trustee

**K. Babu Rao**
Ex-Officio - Trustee

**K. Bhaskar Reddy**
Ex-Officio - Trustee

## MANAGING COMMITTEE MEMBERS

**Pothu Rajaram**
President

**K. Babu Rao**
General Secretary

**K. Bhaskar Reddy**
Vice President - Admin.

**Nadimetla Yellappa**
Vice President - Lit. & Gym.

**Gattu Narsaiah**
Vice President - Cultural

**Gajam Sudharshan**
Treasurer

**Rapelli Parameshwar**
Joint Secretary - Admin.

**Guntuka Parshuram**
Joint Secretary - Lit. & Gym.

**Smt. Radha Mohan**
Joint Secretary - Cultural

**Ekkaldevi Kailash**
Committee Member

**Manthena Ramesh**
Committee Member.

**Vasala Shrihari (Vamshi)**
Committee Member

**Badugu Vishwanath**
Committee Member

**Alle Satyanarayana**
Committee Member

**Talla Naresh**
Committee Member.

**G. Gangarajam**
Committee Member

**Vemula Manohar**
Committee Member

**Dyavarishetty Gangadhar**
Committee Member

**Konkala Thomas Reddy**
Co-opted Member.

**Tatikonda Motiram**
Co-opted Member

## MAHILA SAKHA MEMBERS

**Ponnuri Bharatalaxmi**
President

**Somal Lata**
General Secretary

**T. Karunasri**
Vice President

**T. Aparajitha**
Joint Secretary

**Bhoga Jyotilaxmi**
Committee Member

**Nadimetla Bharati**
Committee Member

**P. Damayanti Devi**
Committee Member

**Pillamarupu Padma**
Committee Member

**Sangeveni Vijaya**
Committee Member

**Yatham Lata Suhas**
Committee Member

**E. Vijayalaxmi**
Co-opted Member


**T. Kamala Kumari**
Special Invitee

**Jayalaxmi Sarma**
Special Invitee

**Susarla Vani Rao**
Hon. Adviser

# సంక్రాంతీ.... సంక్రాంతీ....


– జి. విజయలక్ష్మి





పల్లవి – సంక్రాంతీ సంక్రాంతి చిన్నారి నవ్వుల సంక్రాంతి....
సంక్రాంతీ సంక్రాంతి శ్రీలక్ష్మి కొలువైన సంక్రాంతి.... ॥ సంక్రాంతీ॥

చ॥ గడప గడపకూ పసుపు కుంకుమలు పచ్చతోరణాలూ...
వాకిలి నిండుగ వెండి ముగ్గులూ బంగరు గొబ్బిళ్ళూ....
వీధి వీధి కి భోగిమంటలూ వెచ్చని వేడుకలూ....
వాడ వాడకూ గంగిరెద్దులూ హరిదాస భజనలూ... ॥సంక్రాంతీ॥




చ॥ పిండి వంటల గుభాళింపుల శీతల వాయువులూ...
కొత్త అల్లుళ్ళ ముద్దు ముచ్చట్ల అబ్బుర సందడులూ...
భోగి పళ్ళతో వైభవ మొందే బుజ్జి పాపాయిలూ....
గ్రామ దేవతల సందె సద్దెలూ జాతర వేడుకలూ.... ॥సంక్రాంతి॥

చ॥ పురులు నిండిన ధాన్యపురాసులు లక్ష్మీ వాసములూ...
కొత్త ధాన్యాల కొత్తరుచులతో చక్కెర పొంగళ్ళూ...
గారె బూరెల అరిసె సున్నెల విందు వినోదాలూ...
బంధు మిత్రుల ఆగమనంతో సంక్రాంతి శ్రీకళలూ... ॥సంక్రాంతి॥

## విద్యార్థులకు శుభవార్త




పదవ, పన్నెండవ తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆంధ్రమహాసభ తరపున స్కాలర్‌షిప్ అందించాలని తీర్మానించాము. ముంబై కాస్మోపాలిటన్ నగరంగా అభివృద్ధి చెందినప్పటికి ముంబై నిర్మాతలైన తెలుగువారిలో ఎక్కువ శాతం మంది ఇంకా కార్మికులుగా కటిక పేదరికంలో మగ్గిపోతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో వారి పిల్లలు కూడా జీవితంలో ఎదగాలంటే విద్యార్హతలు తప్పనిసరిగా మారాలి. పేదరికంలో ఉంటూ కూడా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలన్న సదుద్దేశ్యంతో **'స్కాలర్‌షిప్'** ఇవ్వాలని నిర్ణయించాము. అందుకు కావాల్సిన నియమనిబంధనలతో కూడిన ఫారం ఆంధ్రమహాసభ కార్యాలయంలో లభించగలదు. దాన్ని తీసుకొని అర్హతలు, ఆర్థికంగా అవసరం ఉన్న విద్యార్థులు ఆ ఫారం నింపి ఇవ్వగలరని మనవి. అర్హులైన విద్యార్థులకు **శనివారం, 04.02.2012** నాడు సభాముఖంగా స్కాలర్‌షిప్‌లు అందించబడును. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని మనవి



**Felicitation to Meritorious Students on 4th Feb., 2012**

***Students secured 70% and above in H.S.C. and 75% above in S.S.C. are requested to submit a copy of their mark sheet on or before 15.01.2012***

***<u>Scholarships for Needy Students</u>***

The Bombay Andhra Mahasabha & Gymkhana is here by announcing
Scholarships for S.S.C. & H.S.C. Students Passed during the year 2010-2011
on the basis of Merit cum Means

**For more details contact BAMS Office Staff & Committee Members.**



బి.ఎ.ఎం.ఎస్ సమర్పించు

BAMS Presents

# లోకల్ ట్యాలెంట్ షో LOCAL TALENT SHOW

2012 **కేవలం తెలుగు వారికి మాత్రమే** 2012

*Prove your worth through your Talent*

**GROUP & SOLO PERFORMANCES**

- Dance :
  Classicals, Folk & Film
- Singing :
  Classicals, Folk & Film

**ONLY SOLO PERFORMANCES :**

- Instrumental
- Fancy Dress
- Acting

ప్రతి విభాగంలో పోటీలో పాల్గొన దలచినవారు తమ తమ వయోపరిమితిని బట్టి గ్రూపును ఎన్నుకోవలసి ఉంటుంది

- Age group : A - 6 years to 12 years
- Age group : B - 13 years to 18 years
- Age group : C - 19 years to 30 years
- Age group : D - 30 years above

**Audition Dates : 1,2 & 3rd of Febraury, 2012, Timing : 10.00 am to 1.00 pm & 2.00 pm to 6.00 pm**

**Final Performance and Results on : Saturday, 4th Febraury, 2012, at 6.30 pm**

**గమనిక**

- క్లాసికల్ సింగింగ్ & క్లాసికల్ డాన్స్ తప్ప పోటీకి వచ్చే ప్రతి అంశం దేశభక్తికి సంబందించినదై యుండాలి
- ఫ్యాన్సీ డ్రెస్ (సోలో)లో పాల్గొనేవారు కేవలం భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే అంశాన్నే ఎన్నుకోవాల్సి యుంటుంది.
- అటువంటి వాటికే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
- పోటీలో పాల్గొనువారు 5 నిమిషాలు మించకుండా మాత్రమే ప్రదర్శన చేయాలి.
- డాన్స్‌కు సంబంధించిన సి.డి.లు పాల్గొనువారే తెచ్చుకోవాలి
- ప్రతి గ్రూప్‌లో ప్రథమ, ద్వితీయ, స్థానం పొందిన వారు **శనివారం,4.2.2012** రోజున **సాయంత్రం 6.30** గంటలకు ఆంధ్రమహాసభలోని ఆడిటోరియంలో జరుగబోవు సాంస్కృతిక కార్యక్రమంలో ప్రదర్శన ఇవ్వవలసి యుండును.
- వచ్చిన ఎంట్రీలలో పోటీకి ఎన్నికైన వారికి 27.01.2012 న ఫోను ద్వారా తెలుప బడును.

**Entry Fees for Solo : Rs. 50/- & for Group : Rs. 200/-**

**Last Date for Registration : 25th January, 2012**

**Venue** **The Auditorium of The Bombay Andhra Mahasabha & Gymkhana**

**Certificates will be given to all Participants & gifts also will be given to Ist & 2nd winners on 4th Feb. 2012**

# మహాసభలో జరగబోయే కార్యక్రమాలు

## తేది 21-01-2012, శనివారం, "సంక్రాంతి సంబరాలు"



ఆంధ్ర మహాసభ మహిళాశాఖ వారి ఆధ్వర్యంలో 21.01.2012 శనివారం 2.30 గంటల నుండి వివిధ కార్యక్రమాలు వుంటాయి. సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు ఎప్పటివలెనే నిర్వహిస్తారు. పోటీలలో పాల్గొనువారు ముందుగా మహిళాశాఖకు తెలియ చేయవలెను. ఖచ్చితంగా పాల్గొనువారు 2.30 గంటలకు ఆంధ్రమహాసభకు రావలెను. ముగ్గులకు సంబంధించిన సరంజామా ఎవరివి వాళ్ళు తెచ్చుకోవలెను. తరువాత ప్రఖ్యాత సంగీత విద్వాంసురాలు శ్రీమతి పద్మావతి త్యాగరాజు గారి సంగీత కచేరి జరుగును . తదుపరి శ్రీమతి జయవిఠల్ గారి పేరుమీద పసుపు కుంకుమలు మహిళలందరికి పంచబడును. కావున ఈ కార్యక్రమమునకు మహిళలందరూ విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా మహిళాశాఖ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత కోరుతున్నారు మరియు మహిళలచే గొబ్బిళ్ల ఆటలు, పాటలు కూడా ఉంటాయి అని తెలియ చేస్తున్నారు.

## తేది 22.01-2012, ఆదివారం, "విహార యాత్ర"



ఆంధ్ర మహాసభ మహిళాశాఖ ఆధ్వర్యంలో ఎప్పటి వలే విహార యాత్ర కార్యక్రమం 'పనారామిక్ రిసార్ట్ & వాటర్ పార్క్' కర్నాలాలో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం పూర్తిగా మహాసభ జీవిత సభ్యుల మరియు వారి కుటుంబీకుల వరకే పరితం చేయడమైనది. అందువలన ఈ విహార యాత్రలో పాల్గొన దలచిన జీవిత సభ్యులు ప్రతి వ్యక్తికి రూ॥ 400/– మహాసభకు చెల్లించ వలసి ఉంటుంది. ఈ యాత్రకు సంబందించిన బస్సు సౌకర్యం మహాసభే అందిస్తుంది. సభ్యులు తమ పేర్లను నమెదు చేసుకుని తగిన డబ్బును మహాసభకు కట్టవలిసినదిగా మహాసభ మహిళాశాఖ వారు కోరుతు న్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు మహాసభ కార్యాలయంలో సంప్రదించి తెలుసు కొనగలరు. దీనికి సంబంధించిన వివరాలు దర్పణంలోని --- పేజీలో పూర్తిగా వివరించడం జరిగింది.

## తేది 26.01-2012, గురువారం, "గణతంత్ర దినోత్సవ" వేడుకలు

ఆంధ్ర మహాసభ లో 26.01.2012 గురువారం రోజున ఉదయం 10.00 గంటలకు "గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగును. ఆ రోజున స్కూలు పిల్లలతో పరేడ్ షో బ్యాండ్ మరియు దేశభక్తి గీతాలాపన మున్నగు కార్యక్రమాలు జరుగును. మహాసభ సభ్యులందరు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయమనవి. కార్యక్రమానంతరం అల్పాహార విందు జరుగును.




## తేది 04.02-2012, శనివారం, "లోకల్ ట్యాలెంట్ షో"

ఆంధ్ర మహాసభ లో 04.02.2012 శనివారం రోజున సాయంత్రం 6.00 గంటలనుండి బి.ఎ.ఎమ్.ఎస్ సమర్పించు **"లోకల్ ట్యాలెంట్ షో"** లో ఫైనల్ విజేతల స్టేజ్ షో మరియు వారికి బహుమతుల వితరణ ఉంటుంది అలాగే 10వ తరగతి మరియు 12వ తరగతులలో 2010–11 సంవత్సరంలో పాస్ అయిన మెరిట్ విద్యార్థులు, విద్యార్థినిలకు బహుమతి ప్రధానం మరియు అర్హులైన విద్యార్థులకు మహాసభచే ఏర్పాటు చేసిన స్కాలర్‌షిప్పులు ఇవ్వబడును. వివరాలకు పేజి నంబరు..... చూడగలరు.


## తేది 18-02-2012, శని వారం, 'త్యాగరాజ ఆరాధన"



ఆంధ్ర మహాసభ మహిళాశాఖ ఆధ్వర్యంలో 18.02.2012 శనివారం మధ్యాహ్నం 2.00 గంటల నుండి "త్యాగరాజ ఆరాధన" జరుగును. ఈ కార్యక్రమంలో పాల్గొన దలిచిన వారు, పాడగలిగిన వారు తప్పక 4 రోజులు ముందుగా మహిళాశాఖకు తమ పేర్లను తెలియజేయవలెను. ఈ కార్యక్రమమునకు అందరూ విచ్చేసి వీనులవిందుగా త్యాగరాజ స్వామి వారి కీర్తనలు విని ఆనందించ వలసినదిగా కోరుతున్నారు. ముందుగా సామూహిక పంచరత్న కీర్తనలు ఆలపించెదరు. తదుపరి త్యాగరాజ కీర్తనలు పాడ గల్గిన వారు పాడడానికి అవకాశం కలిపిస్తారు.

## తేది 23,24 & 25-02-2012, గురు, శుక్ర, శనివారం, "ఆటల పోటీలు"

ఆంధ్ర మహాసభ మహిళాశాఖ అధ్వర్యంలో ఎప్పటి వలే ఆటల పోటీలు ఫిబ్రవరి 23,24,25 తేదీలలో నిర్వహించ బడును. గురువారం 23 వ తేది క్యారమ్స్, బ్యాట్ మెంటన్, బాస్కెట్ బాల్, రింగుగేమ్, వివిధ రకాల ఆటలకు పోటీలు జరుగును. శుక్రవారం 24 వ తేది రమ్మీ ఆట జరుగును మరియు శనివారం 25 వ తేదీ అడ్డాట జరుగును. ఆటల పోటీలలో పాల్గొను వారు ఫిబ్రవరి 18 వ తేదిలోగా పేర్లు నమోదు చేసుకో వలెను. 8 మంది సభ్యుల కన్నా తక్కువ వున్న యెడల పోటీలు నిర్వహించబడవు. మిగతా వివరాలకు మహిళాశాఖను సంప్రదింప వలెను.

PANORAMIC RESORT
water & amusement park
KARNALA

# పనారామిక్
## రిసార్ట్ & వాటర్ పార్క్



## మహిళా శాఖ వారి అధ్వర్యంలో విహార యాత్ర

**తేది - 22.01.2012, ఆదివారం, ఉదయం 7.00 గంటలకు**

(జీవిత సభ్యులకు మరియు వారి కుటుంబమునకు మాత్రమే)



At PANORAMIC RESORT, Karnala an unforgettable and happy experience. Chirping birds & Fragrant flowers, swaying trees & tranquil mountains, gushing waters and playful fountains, elevate your mood, the moment you enter the 17 acres of green bliss.

**Situated next to the Karnala Birds sanctuary, on the Mumbai-Goa Highway.**

Lush Green open spaces, swimming pool, elaborate water park and adventure sports facilities for the much required adrenaline rush... and much more...

Picnic to **"PANORAMIC RESORT & WATER PARK"**



(Strictly for Life Members & their Family only)

**on 22-01-2012 Sunday at Morning 7.00 A.M.**

**Charges for Adults Rs. 400/-**

(Includes Transport, Breakfast, Lunch, Water Park and All rides etc.)

**తేది - 22.01.2012, ఆదివారం,**
**ఉదయం 7.00 గంటలకు విహార యాత్ర**
**ప్రవేశ రుసుం రూ॥ 400/-,**

**Last date for registration is 20.01.2012**

**Members are requested to fill the entry form printed on the back side of this page**

(for further details & Transportation please contact ANDHRA MAHASABHA Office or Committee Members)





# The Bombay Andhra Mahasabha & Gymkhana

Mumbai

ONE DAY PICNIC TO

## "PANORAMIC RESORT & WATER PARK"

### Entry Form

Name : ______________________________________________

Life Membership No. __________________ No. of Persons ______________

Details of the persons participating:

| Sr. No. | Name | Age | Gender | Relationship |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |
| 6 | | | | |

**Entry Fee**

**For Life Member & their family i.e. Spouse, Unmarried Children & Parents**

**Rs.400/- per Person**

**Children below 3' feet height - Free**

**Entry Fee**

**For Married Children of Life Members**

**Rs.700/- per Person**

**Children below 3' feet height - Free**

**NOTE :** The fee includes traveling, entry fee at Panorama Water Park, Breakfast, Lunch and Tea in the evening.

**Swimming Suits are must..**

__________________________________

Signature of Member

**NOTE**

**The ENTRY PASSES will be issued at Mahasabha only at the time of Registration and Payment. Without Entry Passes will not be allowed to enter the Resort.**

# తేది 19-11-2011, శనివారం "బాలల దినోత్సవ" వేడుకలు



ది బొంబాయి ఆంధ్రమహాసభ & జింఖానా ఆధ్వర్యంలో తేది 19.11.2011 శనివారం రోజు సాయంత్రం 6.00 గంటల నుండి 'బాలల దినోత్సవ' సందర్భంగా సాంస్కృతిక, సంగీత, నృత్య, నాటిక కార్యక్రమము ప్రధాన కార్యదర్శి శ్రీ కె. బాబురావు స్వాగత వచనములతో ప్రారంభమై 3 గంటలపాటు దిగ్విజయంగా మన మహాసభ ఆవరణంలో నిర్వహించబడింది. కూమారి త్రిష గణపతి వందనంతో ప్రారంభమైన కార్యక్రమములో ముంబాయిలోని ప్రముఖ పాఠశాలలనుండి సుమారు 150 మంది విద్యార్థి, విద్యార్థినిలు అనేక ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. మహాసభ మహిళాశాఖ వారి ఆధ్వర్యంలో స్నేహ గ్రూప్ మరియు రోజి గ్రూప్ చిన్నారులు మరాఠి జానపద నృత్యం అధ్భుతంగా ప్రదర్శించారు.




ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటి హైస్కూల్ & జూనియర్ కాలెజ్ నుండి 6 సం॥ లోపు విద్యార్థినులు బుర్రకథ వీనులవిందుగ అలరించారు. ఆ తర్వాత సాంఘిక హాస్యరచయి తల రచనల్లో ప్రముఖ ఘట్టాలను అధ్భుతంగా ప్రదర్శించారు. కె.డి. గాయక్‌వాడ్ తెలుగు స్కూలు, కోలివాడ మరియు ఎస్.ఎల్ రోడ్ మ్యునిసిపల్ స్కూల్, ములుండ్ బాలబాలికలు చేసిన జానపద నృత్యాలు మరియు సాంఘిక నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. అభినయ కాలేజ్ ఆఫ్ డ్యాన్స్ & మ్యూజిక్ నుండి చిన్నారులు భరత నాట్యం అధ్భుతంగా ప్రదర్శించారు, తలోజా నుండి వచ్చిన లెప్రసి & హెచ్ఐవి సోకిన 12 సం॥లోపు పిల్లలు మనోరంజకంగా ఒక జానపద నృత్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసారు. చివరిగా గీతా విధ్యాలయ్ (గోవండి) నుండి 25 మందిపైగా బాలబాలికలు ప్రదర్శించిన











"శాహిద్ హుతాత్మ" అనబడే స్వాతంత్ర యోధుల వీరగాధయొక్క నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది.

పాఠశాల ప్రతినిధులను, ప్రదర్శనలు ఇచ్చిన బాలబాలికలను ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి శ్రీ ఎన్. రామారావ్, ఐఎఎస్ (రిటైర్డ్), గౌరవ అతిథులు శ్రీ మేక పాపారావు , ఎ.ఈ.ఎస్. హైస్కూల్ ట్రస్టిచైర్మన్, మరియు ఖైరి అశోక్ (ఎ.ఓ. ఆఫ్ మునిసిపల్ స్కూల్స్, ముంబయి) సముచితంగా పురస్కారాలతో సత్కరించారు. వేదికనలంకరించిన అతిథులు, 'మహాసభ ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ ఆడిటోరియంను ఎయిర్ కండిషన్ గా తీర్చి దిద్దాలని' కోరుతూ, ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. మహాసభ అధ్యక్షులు పోతు రాజారాం గారు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఎల్.వి.రావ్ గారు, మరియు మహిళాశాఖ అధ్యక్షురాలు పోన్నూరి భారతలక్ష్మి గారు ఈ నాటి కార్యక్రమానికి సహకరించిన పాఠశాలలకు ధన్యవాదములు తెలుపుతూ బాలబాలికలను ప్రోత్సహిస్తు దీవెనలు అందజేశారు. ప్రధాన కార్యదర్శి కె.బాబురావు గారు, మహాసభలో రాబోయే కార్యక్రమాలు, చేపట్టబోయే అభివృద్ధి పనులు తెలిపి, 04.12.2011న జరగబోయే "పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు" జయంతి సందర్భంగా నిర్వహించబోయే మ్యూజికల్ & డాన్స్ ప్రోగ్రాం కి అందరిని రావలసిందిగా కోరారు.

ఈ కార్యక్రమాన్ని గట్టు నర్సయ్య,సాంస్కృతికశాఖ అధ్యక్షులు, శ్రీమతి రాధామోహన్ గారు సాంస్కృతిక శాఖసంయుక్త కార్యదర్శి అధ్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిపాలన శాఖ అధ్యక్షులు కె. భాస్కర్‌రెడ్డి, సాహిత్య & జింఖాన అధ్యక్షులు నడిమెట్ల యెల్లప్ప, సంయుక్త కార్యదర్శి పరిపాలనశాఖ రాపెల్లి పరమేశ్వర్, కోశాధికారి గజం సుదర్శన్, సంయుక్త కార్యదర్శి సాహిత్య & జింఖాన గుంటుక పరుశురాం, కార్యవర్గ సభ్యులు, ఎక్కల్‌దేవి కైలాశ్, మంతేన రమేష్, వాసాల శ్రీహరి (వంశీ), బడుగు విశ్వనాథ్, అల్లె సత్యనారాయణ, తాళ్ల నరేష్, కొంకల థామస్ రెడ్డి, మొదలగువారు పాల్గొని దిగ్విజయంగా కార్యక్రమాన్ని నిర్వహించటానికి కార్యవర్గ సభ్యులు, మహిళాశాఖ సభ్యులు, తమదైన శైలిలో సహాయ సహకారాలు అందించారు. శ్రీమతి రాధామోహన్ గారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.






# తేది 04-12-2011, ఆదివారం "ఘంటసాల జన్మదినోత్సవ" వేడుకలు



ది బొంబాయి ఆంధ్రమహాసభ & జింఖానా అధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 7.00 గంటల నుండి గాన గంధర్వుడు, అమర గాయకుడు "పద్మశ్రీ ఘంటసాల" గారి 90వ జన్మదినోత్సవం సందర్భంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. సాయంత్రం 7.00 గంటల కు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. బాబురావు గారి స్వాగత వచనాలతో ప్రారంభమయినది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా గురు రాధామోహన్ వ్యవహరించగా గట్టు నర్సయ్య ఘంటసాల జీవిత చరిత్రను సోదాహరణంగా వివరించారు. ఈ వేడుకలు రాత్రి 10.00 గంటల వరకు ఆమని ఆర్కెస్ట్రా (కాకినాడ) బృందం వారు పాడిన ఘంటసాల ఆణిముత్యాల 'సంగీత విభావరి' కార్యక్రమం రసజ్ఞులను మైమరిపించింది. సుమారు 10 సినిమా పాటలకు 'శృతిలయ ఆర్ట్స్ అకాడమి' (తణుకు) వారు ప్రదర్శించిన నృత్యప్రదర్శనకు, 'ఊహలు గుసగుస లాడే' అనే పాటపై మహాసభ మహిళాశాఖ సభ్యులు చేసిన నృత్యానికి పెద్ద ఎత్తున విచ్చేసిన తెలుగు ప్రేక్షకులు ఆనందడోలికలలో తేలియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి దాదర్ వడాల నియోజకవర్గం ఎమ్ఎల్ఏ శ్రీ కాళిదాస్ కోలంబ్‌కర్, గౌరవ అతిథులుగా మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ రఘునాథ్ తావాయి, శ్రీ సిద్ధివినయక్ మందిర ట్రస్టీ శ్రీ ఏక్‌నాథ్ సంగం గారు హాజరైనారు. ముఖ్య అతిథి మరియు గౌరవ అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత ఆంధ్రమహాసభ అధ్యక్షులు పోతు రాజారాం, ప్రధాన కార్యదర్శి కె. బాబురావు కార్యవర్గంతో కలిసి అథితులను శాలువ, పుష్పగుచ్ఛం మరియు మొమెంటోతో ఘనంగా సన్మానించారు. మహాసభలోని కొన్ని సమస్యలు Lease renewal, Water supply and Drainage system తీర్చడానికి Mumbai Municipal Corporation నుండి సహాయసహకారాలు అందించవలసిందిగా కోరుతూ ఒక వినతి పత్రాన్ని ప్రధాన కార్యదర్శి కె. బాబురావు, అధ్యక్షులు పోతు రాజరాం గారు సమర్పించారు. దీనికి వెంటనే స్పందించిన ముఖ్య అతిథి శ్రీ కాళిదాస్ కోలంబ్‌కర్‌గారు నియోజక వర్గ నిధులనుండి ఐదు లక్షల రూపాయల వరకు వెచ్చించి Water supply and Drainage system సమస్యలు పరిష్కరిస్తామని, Lease renewal విషయంలో Mumbai Municipal Corporation ను సంప్రదించి సహకరిస్తామని వాగ్దానం చేశారు. ప్రేక్షకులు తమ హర్షధ్వానాలతో ఎమ్.ఎల్.ఎ గారి వాగ్దానాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ప్రధాన కార్యదర్శి కె.బాబురావు గారు పరియం చేసి ముఖ్య అతిథి ద్వార ఘనంగా సత్కరించారు. మహాసభ కార్యవర్గం ధన్యవాదాలు తెలియజేస్తు ప్రధాన కార్యదర్శి కె. బాబురావు వందన సమర్పణ చేశారు. కార్యక్రమం చివరిగా వాద్యబృందాన్ని, కళాకారులను మహాసభ కార్యవర్గం సన్మానించింది.










ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి ధర్మకర్తల మండలి కార్యదర్శి కె. రమేష్‌బాబు, టి. భూమేశ్వర్, మూల సిద్ధారెడ్డి గారు సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య, లిటరరి & జింఖానా ఉపాధ్యక్షులు నడిమెట్ల యెల్లప్ప, పరిపాలనశాఖ ఉపాధ్యక్షులు కె. భాస్కర్ రెడ్డి, రాపెల్లి పరమేశ్వర్, శ్రీమతి గురు రాధా మోహన్, గజం సుదర్శన్, మంతెన రమేష్, బడుగు విశ్వనాథ్, జి.గంగారాజం, ద్యావరశెట్టి గంగాధర్, కె.థామస్ రెడ్డి గారు పాల్గొన్నారు.




"ఊహలు గుస గుస లాడే....." పాటపై ఆంధ్రమహాసభ మహిళాశాఖ వారి నృత్య ప్రదర్శన

## దర్పణం లో ప్రకటన రేట్లు

| | | | |
|---|---|---|---|
| బ్యాక్ కవర్ (ఫుల్ పేజి కలర్) | రూ॥ 3,000/- | బ్యాక్ కవర్ (ఇన్ సైడ్ కలర్) | రూ॥ 2,000/- |
| ఇన్‌సైడ్ కవర్ పేజి కలర్ | రూ॥ 2,000/- | బ్లాక్ & వైట్ ఫుల్ పేజి | రూ॥ 1,000/- |
| బ్లాక్ & వైట్ హాఫ్ పేజి | రూ॥ 600/- | బ్లాక్ & వైట్ పావు పేజి | రూ॥ 350/- |

- ప్రకటన సంబంధిత వివరాలు మాకు ప్రతి నెల 20వ తేది లోపు చేరాలి.
- చెక్కులు / డ్రాఫ్టులు :The Bombay Andhra Mahasabha & Gymkhana; పేరుమీద తీయాలి.
- సభ్యుల ప్రకటనలకు 10%(Discount) రిబేటు ఇవ్వబడును

మూడు నెలలకై, ఆరునెలలకై, సంవత్సరానికై ఒకే సారి ఆర్డర్ ఇచ్చు వారికి ధరలలో రాయితీలు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి.
ఫోన్ నం. 24144377/88.

## తేది 22-11-2011, మంగళవారం "కార్తీక దీపాలంకరణ" వేడుకలు



ఆంధ్ర మహాసభ ఆవరణ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి మందిర మందు 22వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి, కార్తీక ద్వాదశి పుణ్యదినమున, మహిళాశాఖ ఆధ్వర్యంలో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమములు జరిగినవి. ముందుగా 4 గంటలకు ప్రముఖ గాయని ఎన్.సి. సీతాదేవి గారి వద్ద శిక్షణ పొందిన కొందరు మహిళలు శ్రీమతి పి. భారతలక్ష్మి, ఎస్. లత, రామలక్ష్మి, సీతాలక్ష్మి, పద్మని, జ్యోతి భోగ, పి. పద్మ, టి. అపరాజిత, అన్నపూర్ణ మొదలగువారు శ్రీమతి ఎన్.సి. సీతాదేవి గారితో కలిసి వేదికపై అనేక భక్తి గీతాలు ఆలపించారు. రామదాసు కీర్తనలైన 'ఏతీరుగనను దయచూచెదవో, పలుకే బంగారమాయెనా, తారకమంత్రము" మరియు అన్నమాచర్య కీర్తనలు శివునిపై, నారాయణునిపై, అమ్మవారిపై ఎన్నో కీర్తనలు ఆలపించి సభికులను ఆనందంలో ముంచివేశారు.

ఈ సంగీత కార్యక్రమానికి సీతాదేవి గారి బృందానికి వయెలిన్‌పై 'సుశీల' గారు సహకారాన్ని అందించారు. తదుపరి మహిళలందరూ శివలింగాకారంలో దీపములనువుంచి వెలిగించారు. లింగాష్టకం, బిల్వాష్టకం, హనుమాన్ చాలీసా, దేవీస్తోత్రాలు మొదలగు భక్తిగీతాలు ఆలపించారు. పూజ, అర్చన అనంతరం హారతులిచ్చారు. శ్రీమతి ఎన్.సి. సీతాదేవిగారిని మహిళాశాఖ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత శాలువా, పుష్పగుచ్ఛం, కానుకలతో ఘనంగా సత్కరించారు. ఆమెతో పాడిన అందరికీ కానుకలిచ్చి సత్కరించారు. కార్యక్రమానికి వచ్చిన అందరికీ కార్తీక భోజనములు ఏర్పాటు చేసి, చిరుకానుకలు, ఫలములు ఇచ్చి పంపించారు. ఈ కార్యక్రమం ఎంతో బాగుందని అందరూ మెచ్చుకున్నారు. మహాసభ అధ్యక్షులు పోతురాజారాంగారు, కార్యదర్శి కె. బాబురావుగారు మొదలగు ప్రముఖులు ఈ కార్యక్రమానికి వచ్చి అభినందనలు తెలిపారు. అందరికి మహిళాశాఖ కార్యవర్గం ధన్యవాదాలు తెలిపారు.

## తేది 15-12-2011, గురువారం "అష్టలక్ష్మీపూజ" వేడుకలు





ఆంధ్రమహాసభ మహిళాశాఖ ఆధ్వర్యంలో 15.12.2011 గురువారం ఉదయం 11.00 నుండి మార్గశిర గురువారం సందర్భంగా సామూహిక "అష్టలక్ష్మీ పూజలు", మహా వైభవోపేతంగా జరిగినవి. మహిళలందరూ ఎంతో ఉత్సాహంగా శ్రద్ధతో, దూరదూరాల నుండి అధికసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీమతి వి. సుజాతా మూర్తిగారు ఎంతో చక్కగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అష్టలక్ష్ముల అష్టోత్తరములు, కనకధార స్తోత్రములు, లక్ష్మీ స్తోత్రములు ఎంతో శ్రావ్యంగా పఠించి, భక్తితో పరవశించారు. ముందుగా లక్ష్మీదేవిని ఎంతో అందంగా అలంకరించి వేదికపై ప్రతిష్ఠించారు. అనేక దీపములతో స్వస్తిక్‌గా అలంకరించి, అష్ట కలశములతో మహిళలందరూ ఎంతో భక్తితో పూజలు చేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిలలందరు షడ్రషోపేతమైన భోజనములు చేసి పూజలు చక్కగా నిర్వహించినందుకు కార్యవర్గాన్ని ఎంతో ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్నంతటిని ఎంతో చక్కగా నిర్వహించిన శ్రీమతి వి. సుజాతామూర్తిగారిని మహిళాశాఖ అధ్యక్షురాలు శ్రీమతి భారతలక్ష్మి కార్యదర్శి ఎస్. లత, మరియు కార్యవర్గం ఎంతో ఘనంగా సత్కరించారు. ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు నిర్వహించాలని అందరూ కోరారు. కార్యక్రమానికి వచ్చిన మహిళలందరకు మహిళా శాఖ కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేసింది.

## తేది 24-12-2011, శనివారం, "సంగీతావధానం"





ఆంధ్ర మహాసభలో శనివారం 24.12.2011 సాయంత్రం 7.00 గంటలకు నిర్వహించబడిన విలక్షణ శాస్త్రీయ లలిత, జానపద సినీరాగావధాన ప్రదర్శన ప్రేక్షకులను ఆశ్చర్య, ఆనంద చకితుల్ని చేసింది. రాగావధాని చిమ్మపూడి శ్రీరామమూర్తి (హైదరాబాద్) సంగీత విద్వాంసులైన శ్రీరామమూర్తి, పృచ్ఛకులు ఇచ్చిన సమస్యా పూరణం, రంగస్థల పద్యం, లలితగీతం జానపదగీతం, అష్టపది, అన్నమాచార్య, దండకం, శతకముల వంటి పలు అంశాలు ఇచ్చి వారు కోరిన రాగాలలో పాడమని అడుగగానే అవధాని సినీ గీతాలను కూడ ఉదహరిస్తూ ఇచ్చిన అంశాలను అలవోకగా, శ్రావ్యంగా గానం చేసి వినిపించారు. పృచ్ఛకులుగా ఆకెళ్ళ ప్రసాద్, కె. ఉమారాణి, తోట సుదర్శన్, కల్యాణగౌరి, శ్రీదేవి, అన్నపూర్ణ, సమన్వయ కర్తగా డా॥ జి.హరికిషన్ వ్యవహరించారు. వయోలిన్ పై ప్రవీణ్, తబలపై నగేష్ సహకరించారు. అధ్యక్షులు పోతు రాజారాం మరియు ప్రధాన కార్యదర్శి కె.బాబురావు గారు, ధర్మకర్తల మండలి కార్యదర్శి కె. రమేష్ బాబు మహిళాశాఖ అధ్యక్షు రాలు పి. భారతలక్ష్మి గారు అవధానిని, పృచ్ఛకులను శాలువ, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని లిటరరీ & జింఖానా ఉపాధ్యక్షులు నడిమెట్ల యెల్లప్ప పర్యవేక్షించారు. వందన సమర్పణ సంయుక్త కార్యదర్శి (పరిపాలనశాఖ) రాపెల్లి పరమేశ్వర్ చేసారు.

## తేది 01-01-2012, ఆదివారం, త్రాగు నీరు మరియు పారిశుద్ధ వ్యవస్థల నూతనీకరణకు భూమి పూజ

ఆంధ్ర మహాసభలో ఆదివారం 01.01.2012 ఉదయం 11.00 గంటలకు అనుకున్న విధంగా త్రాగు నీరు మరియు పారిశుద్ధ వ్యవస్థల నూతనీకరణకు భూమి పూజ కార్యక్రమం దాదర్ వడాల నియోజకవర్గం ఎమ్ఎల్ఏ శ్రీ కాళిదాస్ కోలంబ్కర్ గారి చేతుల మీదుగా మహాసభ సభ్యుల సమీక్షంలో ఎంతో ఉత్సాహంగా ఒక వేడుకలాగా జరిగింది. ఎమ్.ఎల్.ఎ. శ్రీ కోలంబ్కర్ గారు కూడా చాలా చక్కగా తన నియోజక వర్గ నిధులనుండి ఆంధ్రమహాసభ అభివృద్ధికి గాను తనవంతు సహాయ సహకారాలను అందిచడానికి, అధికార యంత్రాంగాన్ని రంగంలోనికి దింపడానికి  అంగీకరించారు. ఈ సభలో శ్రీ ఎన్. విఠల్ గారు ప్రత్యేకంగా మహాసభ ఓపెన్ ఎరియా ఫ్లోరింగ్ (గ్రౌండ్) కి గాను కావలసిన టైల్స్ / పేవర్ బ్లాక్స్ సంగతి కూడా ప్రస్తావించినారు. ఇందుకు కూడా ఎమ్.ఎల్.ఎ. శ్రీ కాళిదాస్ కోలంబ్కర్ గారు హృదయపూర్వకంగా అంగీకరించి, వెను వెంటనే మాడా కాంట్రాక్టర్ శ్రీ గోలాని గారికి ఆదేశాలు సభా ముఖంగా తెలియ జేసినారు. ఇందుకు కూడా మహాసభ ఆయనకు ధన్యవాదములు తెలుపుతోంది. వచ్చిన అథితులకు, మహాసభ సభ్యులకు అల్పాహారం అందించారు.





## 'దే'వుడెక్కడ ?

సాహితీ దర్పణం

కవిత

దేవుళ్లుండేది
మనిషి చేసిన మట్టి బొమ్మల్లో కాదు
శిల్పి చెక్కి సింగారించిన
రాతి శిల్పంలో కాదు...

ప్రబోధకులు బోధించే ప్రవచనాల్లో కాదు
పురాణాల్లో కాదు పుణ్యక్షేత్రాల్లో అసలే కాదు

గుళ్లో కాదు గుండం లో కాదు
గురుబోధల్లో కాదు బాబాల బూడిదలో కాదు.

మంత్రాల్లో కాదు తంత్రాల్లో కాదు
వశీకరణలో కాదు వల్లు బండలో కాదు

చేతబడిలో కాదు పాత జాతకాల్లో కాదు
మసీదులో కాదు మందిరం లో కాదు

ఆలయంలో కాదు హిమాలయంలో కాదు
మహిమల్లో కాదు మరమనిషిలో కాదు

మరెక్కడా ?

ఏ ఆధీనములేని దీనులను ఆదుకునేందుకు
మేమున్నా మని
ముందుకు వచ్చిన ఆపన్న హస్తాల్లో...

ఆకలికి అన్నం పెట్టి సేద దీర్చి ఓ దార్చి
అక్కున చేర్చుకునే అవ్వ శుభాశీస్సుల్లో...

సాహసము కోల్పోయిన నిస్సాహాయుల్ని
ఆదుకునే ఆపద్బాంధవుల్లో

సమస్యలతో సతమత మవుతున్నప్పుడు
సాక్షాత్కరించి చేయూత నిచ్చిన
సానుభూతి పరుల్లో...

నా వారంటూ ఎవరూ లేక
కొట్టు మిట్టాడుతూన్న ఒంటరికి
మరో ఉషోదయాన్ని
చూపిన "మానవత్వం" లో...

ఏ సహకారం లేక ఆఖరి పోరాటంతో
పడుతూ లేస్తున్న సాటి మనిషికి
సహకరించే తోటి "స్నేహాస్తం" లో...

ప్రసవ వేదన నుండి ప్రతి క్షణం కలిమి లేముల్లో
కష్టసుఖాల్లో కల కాలం కన్నవారొసంగే
కరుణా కటాక్షాల్లో...

అన్నింటినీ మించి
నేనున్నా నంటూ కొండంత ఆశతో
కొరి జీవం వరకు ఊపిరి నాడిస్తున్న
నీ "నమ్మకం" లో...

ఉన్నారు దేవుళ్లు
ఉంటారు శాన్నాళ్ళు...

"ఆనంద్ భారతి"
(నడిమెట్ల యెల్లప్ప)

## చిన్ని కృష్ణుడు

గేయ కవిత

ఎక్కడమ్మావాడు ఎక్కడున్నాడు ?
పిల్లనగ్రోవిని చేబూనినవాడు
నెమలి ఈకలను ధరించినవాడు
ఎక్కడమ్మా వాడు ఎక్కడున్నాడు ?

వెన్నముద్దల కోసం
గోపికలింటికి గాని వెళ్ళాడా ?
బంతితో ఆడుతూ
ఆ కాళింది మడుగువైపు గాని వెళ్ళలేదు కదా ॥ఎక్క॥

కొమ్మల్లో కోయిలా నీవు చూచావా ?
ఓ పొన్నాగ వృక్షమా, నీవుగాని చూడలేదు కదా ?

ఓ మల్లెపొదా, ఓ మాలతీలతా !
నా చిన్ని కృష్ణుడు, ఇటుగాని వస్తే
వాడిని ఇంటికి వెళ్ళమని చెప్పరూ
ఇంటి దారి చూపరూ....!

పొన్నూరి భారతలక్ష్మి
మహిళాశాఖ అధ్యక్షురాలు

Phase 9
Creative Studio

Phase 9
Creative Studio

We are one of the most competitive, efficient and quality conscious transfer service providers in Mumbai, committed to ensuring the highest degree of satisfaction for our valued customers.

We have very sophisticated, state-of-the-art equipment that affords cutting- edge technological solutions. Our team, which has a very well-qualified, dedicated professional with over 15 years of experience....

**We offer the following services:**

**Studio Services:**

- ☑ Digi Beta - Digi Beta
- ☑ Digi Beta - Beta
- ☑ Beta – Beta
- ☑ Beta - DV Cam
- ☑ DVD – Beta
- ☑ DVD NTSC- Beta
- ☑ Hi 8/DV Cam - Beta
- ☑ Beta - DVD
- ☑ Beta - CD
- ☑ Umatic - CD
- ☑ VHS - CD
- ☑ VHS - DVD
- ☑ DV Cam/Hi 8 - CD
- ☑ DV Cam/Hi 8 - DVD
- ☑ DVD - DVD
- ☑ CD - CD
- ☑ Audio Tape - CD
- ☑ Stock Footages (per 10 secs.)
- ☑ Viewing Charges
- ☑ Airchecks DVD
- ☑ Television Episodes
- ☑ Music Videos

**We also provide professional equipment services for hire on request.**

**Our Specialization:**

**Treatment of fungus** (for Beta, Umatic & VHS tapes) **& transferring to all formats.**

*Our Distinguished Clients*

**Prop. Ramesh Anumalla**

Phase 9 Creative Studio, 110/30, B.D.D. Blocks, S.S. Amrutwar Marg, Worli, Mumbai - 400 018.
Mob: +91-98200 73040, +91-98201 62046. E-mail: phase9studio@gmail.com
Website - www.phase9studio.com

# ‘యజ్ఞం’లా సాగిన

రచన - కొంకల థామస్‌రెడ్డి

# సో‘మంచి’ సేవలు



కీ॥శే॥ సోమంచి యజ్ఞన్న శాస్త్రి

(గత సంచిక తరవాయి)

1953 అడిషినల్ మునిసిపల్ కమిషనర్‌గా ఉంటూ దేశంలో నగర పాలిక సంస్థల్లో టేక్సుకు సంబందించిన చట్టాలు తయారు చేసేందుకు ఏర్పాటు చేయబడ్డ విచారణా సంఘంలో సభ్య కార్యదర్శిగా దేశమంతా తిరగాల్సి వచ్చింది. దానికి ఒక సంవత్సరం పట్టింది. ఇలా తను ఆఫీసు కార్యకలాపాల్లో బిజీగా ఉంటూ ఆంధ్రమహాసభ భారాన్ని వి.ఆర్. స్వామి భుజస్కంధాలపై పెట్టి (1955-57) భవన నిర్మణానికి ఫండ్ రైజింగ్ కార్యక్రమాల్ని ముమ్మరం చేయించారు. విస్తృత సాంస్కృతిక కార్యక్రమాలు ఆంధ్రానుండి తెప్పించి డోనర్ కార్డుల సాయంతో ధనం ప్రోగు చేసే ప్రయత్నం చేశారు. దీనికోసం ఎన్నో సావీనీర్‌లు కూడ ప్రచురించారు. సభ్యుల సంఖ్య పెంచే ప్రయత్నం చేశారు.

1955 - 57 మధ్య ప్రముఖ తెలుగు సామాజిక కార్యకర్త శ్రీ వి.ఆర్.స్వామిగారు ఆంధ్రమహాసభకు ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. 1956 అగస్టు 15 న మహసభలో జాతీయ పతాకం ఎగురవేసారు. అప్పటినుంచి ఆంధ్రమహాసభ అభివృద్ధి కార్యక్రమాల్ని వి.ఆర్.స్వామి గారి భుజస్కంధాలమీద వుంచి తన దృష్టినంతా ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటి పై కేంద్రికరించి దాని పురోగతికి పాటుపడేందుకు కృషి చేయడం మొదలు పెట్టారు. ఆంధ్ర ఎడ్యుకేషన్ స్కూలు 1943 శ్రావణ పౌర్ణమి నాడు స్థాపించబడింది. కాని 15 ఏళ్ళు గడిచిన దాని పురోభివృద్ధి అనుకున్నంత వేగంగ జరగలేక పోయింది. దాని బాల్యదశ మటుంగాలోని ప్రస్తుతం కింగ్‌సర్కల్ రైల్వేస్టేషన్ దిగువ ప్రదేశంలో, సాయన్ రోడ్‌లోని “శాస్త్రిగల్లి” మిలిటరి బారెక్స్‌లో గడిచింది.(సోమంచి సంస్మరణార్థం నామ కరణం చేయబడ్డదే ఆ శాస్త్రి గల్లి) కాని తరగతులు పెరిగే పరిస్థితిని అర్థం చేసుకున్న శాస్త్రి గారు, పాఠశాల పక్కనే ఉన్న తన ఇంటిని (బ్యారెక్స్ నం. టి-57) ఆంధ్ర ఎడ్యుకేషన్ స్కూల్‌కు ఉచితంగా ఇచ్చేసి 1960 మే నెలలో సయన్ హస్పిటల్‌లోని ఆఫీసర్స్ క్వాటర్స్‌లోనికి తన నివాసాన్ని మార్చుకున్నారు. అప్పటికే (1055-60 మధ్య) వడాలాలో, ప్రస్తుతం ఆంధ్ర ఎడ్యుకేషన్ హైస్కూల్ కోసం స్థలాన్ని కార్పోరేషన్ నుండి పొందడం జరిగింది. ఆ సమయంలో తాను డిప్యూటి కమీషనర్‌గా ఉంటూ ఆంధ్ర ఎడ్యుకేషన్ హైస్కూల్ కు ఓ పెద్ద దిక్కుగా ఉంటూ దాని పురోగతికి తనవంతు సహాకారాన్ని అందిస్తూ వచ్చారు. ఆ రోజుల్లో (1954 - 60 మధ్య) తాను మునిసిపల్ కార్పొరేషన్‌లో కొన్ని కీలక వ్యవహారాలకు పర్యవేక్షకుడిగా ఉండేవాడు. ముఖ్యంగా ఆరోజుల్లో ముంబయి చుట్టూ ఉన్న ఎన్నో గ్రామ పంచాయితీలు మునిసిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయించే వ్యవహారాలకు ఇన్‌చార్జ్ డిప్యుటి కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించేవారు. అందులో భాగంగా బాంద్రా నుండి బొరివలి, సయన్ నుండి ములుండ్, సయన్ నుండి ట్రాంబే వరకు ఉన్న గ్రామ పంచయితీలను కార్పొరేషన్‌లో విలినం చేయడానికి మాస్టర్ ప్లన్ తయారు చేయడం, దానిని అమలు పరచడం వంటి బాధ్యతలు సంపూర్ణంగా శాస్త్రిగారి పైన ఉండేవి. దాని ప్రధాన కార్యాలయం అప్పటి వి.టి.లోని మున్సిపల్ భవనంలో ఉండేది. కాని శాస్త్రిగారు మాత్రం బాంద్ర ఆఫీసులోనుండి తన పనులను పర్యవేక్షించేవారు. గ్రామ పంచాయితీలను విలీనం చేయడం ఎంతో కృషితో కూడుకున్న పని. అలా పగలంతా ఆ పనులలో లీనమై, ఇంటికొచ్చిన తర్వాత కొంచెం విశ్రాంతి తీసుకొని, ఆంధ్ర ఎడ్యుకేషన్ సోసైటి పురోభివృద్ధి, దాని శ్రేయస్సుకై ప్రణాళికలు తయారు చేసేవారు. దానిలో భాగంగా రాత్రుల తరబడి కూర్చొని ఎన్నో నాటాకాలు, కథలు రాసి, వాటిని విజయవాడ, రాజమండ్రి, మచిలీపట్నం, హైదరాబాదు మున్నగు నగరాల్లో ముంద్రించి వాటితో వచ్చిన ధనం ఆంధ్రా ఎడ్యుకేషన్ హైస్కూల్ భవన నిర్మాణానికి

అందించేవారు. అప్పటికే యజ్ఞన్నశాస్త్రిగారు ఒక రచయితగా, కథకుడిగా నాటిక రచయితగా, వక్తగా, ఆంధ్రరాష్ట్రంలో పేరు పొంది ఉండటమే గాక, ఒక ప్రముఖ రచయితగా ఎదిగి ఉండడంతో ఆయన రచించిన 20 నాటాకాలు, పుస్తకాలు, ఎన్నో కథలు, వ్యాస సంపుటాలు, మార్కెట్‌లో హాట్‌కేకుల్లాగా అమ్ముడుపోయేవి. అంతేగాక 1955 నుండి సయన్‌లో ఉన్న షణ్ముఖనందా ఫైన్ ఆర్ట్స్ ఆండ్ సంగీత సభలో క్రీయశీలక సభ్యుడుగ ఉంటూ తరువాత ఆరు సంవత్సరాలు దాని అధ్యక్ష పదవినలంకరించి, చివరికి 12 ఏళ్ళు దాని ట్రస్టీగా వ్యవహరించిన శాస్త్రిగారు ఎన్నో వైవిధ్య, సాంస్కృతిక కళాఖండాలను, కాళాకారులను ఆంధ్రలోని పలు ప్రాంతాలనుండి తెప్పించి అక్కడ ప్రదర్శించి వాటి వల్ల పొందిన ధనంతో ఎ.ఇ.ఎస్ భవన నిర్మాణానికి వెచ్చించారు. అలాగే ప్రస్తుతమున్న షణ్ముఖానందహాల్ కొత్త ఆడిటోరియమ్ నిర్మాణానికి నాటి ప్రెసిడెంట్‌గా ఉన్న క్రీ.శే. పద్మశ్రీ టి. వి. రామనుజం గారికి కుడిభుజంగా ఉంటూ ఎంతో సహాయసహకారాన్ని అందించిన మహామేధావి శ్రీ శాస్త్రిగారు. తన కార్యాలయం పనులలో ఎంతో బిజీగా ఉండికూడా కళారంగంలో తనకున్న అభిరుచిని చంపుకోలేక కింగ్ సర్కల్‌లో (మటుంగాలోని) భారతీయ సంగీత కళా అకాడమి అభివృద్ధి కూడ ఎంతో సహాయం అందించారు శ్రీ శాస్రిగారు.

ఇక సాహిత్యరంగంలోకి వెల్తే ఆయన ఒక అనంత సాగరం. ఎక్కువగా రాత్రి సమయంలో భోజనం తర్వాత కొంచెం సమయం కుటుంబ సభ్యులతో గడిపి, వారు నిదురించిన తర్వాత తన రచనా వ్యాసంగం కొనసాగించేవా రాయన. అపారమైన ఆయన పఠనాసక్తిలో ఎందరో ఉద్దండ రచయిత గ్రంధాలు తన స్వీయ గ్రంధాలయంలోకి చేరిపోయాయి. ఆ అపార గ్రంధాల పఠనంతో ఒక విశిష్ట రచయితగా మారిపోయారు శ్రీ శాస్త్రిగారు. ఆయన రచనలకు స్వరాష్ట్రములోని పత్రికా సంపాదకుల నుండి, ప్రచురణకర్తల నుండి ఎంతో డిమాండ్ ఉండేది. “భారతి” ‘యువ’ పత్రికల వారు తరచు శ్రీ శాస్త్రిగారి వ్యాసలకై వేచి చూసేవారు. అవేగాకుండా హైదరాబాదు, పుణే, కలకత్తా, మద్రాసు మున్నగు నగరాలనుండి ఎన్నో ప్రవేటు సంస్థలు, విడుదల చేసే ఉగాది సంచికలకు వ్యాసాలు రాయమని వాటి నిర్వహకులు శాస్త్రిగారిని కోరేవారు. వీలైనంత వరకు వారి అవసరాల్ని బట్టి వ్యాసాలు, కథలు, నాటికలు అందించి వారికి సహకరించేవారు. అంతేగాక తనకు ఇష్టమైన ఏవైనా అంశాలపై నాటికలు, నాటకాలు రాయాలి అని తలస్తే సాధారణంగా శీతాకాలంలో తన డ్యూటీకి ఒక నెలరోజులు శెలువు తీసుకొని వాటి ఫ్రేమ్ తయారు చేసికొని రచనలు సాగించేవారాయన. ఇలా తన రచించిన నాటికల్లో ప్రముఖంగా హంతకులెవరు (1953), ఈ సంసారం (1953) లోకులు కాకులు (1954), పెద్ద మనుషులు (1954), మాయనొప్పులు (1955), రిహార్సల్సు (1955), ఆంధ్ర నాటక రంగానికి జై (1955), న్యాయం (1955), కళ్యాణి (1956), మహానుభావులు (1957), ముతక చీర – జరీఅంచు (1970), సత్యానికి సరిహద్దులు (1968), పాపం సోకని పతనం (1970), హద్దులు – సరిహద్దులు (1968), ఇలా 15 ఏళ్ళలో 15 నాటికలు ప్రముఖ పత్రికలలో ప్రచురింబడి ఎన్నో ప్రదర్శనకు నోచుకున్నాయి.

(సశేషం...)


## URGENTLY REQUIRED

**For the following posts at The Bombay Andhra Mahasabha & Gymkhana**

**1. Manager (Post 1)**
**Age: 30 - 40 yrs, Min. Qual.: B. Com**

With Knowledge of English, Hindi, Marathi & Telugu language besides Computer proficient preferably Tally software.

Should also be very proficient in oral and written communications.

**2. Office Asst. (Post 2)**
**Age: 22 - 40 yrs, Min. Qual.: 12th**

With Knowledge of English, Hindi, Marathi & Telugu language. Knowledge of computer skill is a must.
Should also be very proficient in oral and written communications

Apply or E-mail your CV immediately mentioning the post applied for with present and expected salary & other details before **15th January 2012** to

**The General Secretary, The Bombay Andhra Mahasabha & Gymkhana, 10/C, L. Nappoo Rd, Hindu Colony, Dadar (E), Mumbai - 400 014. Phone: 2414 4377/88**
**email.: *mahasabha@gmail.com***

**కింద ఇవ్వబడిన పోస్టులకు దరఖాస్తులు వేంటనే కావలెను.**

మేనేజర్ – (01), ఆఫీస్ అసిస్టెంట్ – (02)
కనీస అర్హతలు
**మేనేజర్ – వయస్సు – 30** నుండి 40 సంవత్సరాలు B.Com లేదా ఏదైనా డిగ్రీ, కంప్యూటర్, ట్యాలి, వర్డ్, ఎక్సెల్, తెలుగు, ఇంగ్లీషు, హిందీ, మరాఠీ భాషపై అవగాహన కలిగి ఉండవలెను.
**ఆఫీస్ అసిస్టెంట్ – వయస్సు 22 నుండి 40** సంవత్సరాలు, 12వ తరగతి, తెలుగు, ఇంగ్లీష్, హిందీ, మరాఠీ భాష అవగాహన కలిగి ఉండవలెను.

వివరాలకు – మీ బయోడేటాతో మహాసభ అఫీస్‌లో
**15 జనవరి 2012** లోపు సంప్రదించండి

**అడ్రసు –**
**ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా**

**10/సి, లఖంసీనప్పూ రోడ్, హిందు కాలని, దాదర్ (ఈస్ట్), ముంబయి - 400 014, ఫోన్.- 022 - 24144377 / 88**

స్థాపన 1975



# శ్రీ వేంకటేశ్వర (బాలాజీ) దేవస్థానం (రజి)

## (వర్లి, ముంబయి)

బి.డి.డి.చాల్ నం.84, 85 మధ్యన, 83,90,91 దగ్గర,
వర్లి, ముంబయి-18.

దైవ స్వరూపులారా నూతన సంవత్సర శుభాకాంక్షలు !

ముంబయి నగర వర్లీ విభాగంలోని అతిపురాతన ప్రతిష్ఠాత్మకమైన **శ్రీ వేంకటేశ్వర (బాలాజీ) దేవస్థానం** గత రెండు సంవత్సరాల నుండి మీ అందరి భక్తుల సహాయ సహకారాలతో మరియు శ్రీవారి అనుగ్రహముతో జీర్ణోద్ధార మరియు పునర్‌నిర్మాణ కార్యక్రమాలు చేపట్టి, నేడు అతి భవ్యదివ్య రూపంగా రూపు దిద్దుకొని, శ్రీవారి ప్రతిష్ఠాపన జరుపుకొనుటకై సిద్ధమై ఉన్న విషయం మన అందరికి విదితమే. ఇంతటి మహోన్నతమైన కార్యానికై మీలాంటి సేవా భావి భక్తులందరు సహాయ సహకారాలు అందించినందుకు దేవస్థాన ట్రస్టీ తరపున శతకోటి ధన్యవాదాలు.

వేదపండితులు, బ్రాహ్మణులు, మహాపురుషుల ఆధ్వర్యములో శ్రీవారి ప్రతిష్ఠాపన, హవన యజ్ఞములు మరియు అన్నదానములు తదితర కార్యక్రమాలు అతి కనువిందులుగా **తేది. 2,3,4 ఫిబ్రవరి 2012** శుభ దినములలో జరుపుకోవాలని దేవస్థానం ట్రస్టు నిర్ణయించుకున్నది.

కావున ఈ శుభ కార్యక్రమానికై ఇంతకు ముందులాగే మీరందరు ముందుకు వచ్చి యథాశక్తితో ఆర్థిక సహాయ సహకారాలు అందించి కార్యక్రమమును విజయవంతము చేసి శ్రీవారి అనుగ్రహం పొందగలరని మనవి.

కార్యక్రమము పూర్తి వివరాలు త్వరలోనే అందరికి అందజేయబడును. విరాళములు యివ్వదలచుకొన్న దాతలు ఈ క్రింది దిగువ నంబర్లను లేదా దేవస్థాన కార్యాలయమును సంప్రదించండి.

**గమనిక :**

**మీ ఆర్థిక సహాయం క్యాష్ లేదా చెక్ "శ్రీ వేంకటేశ్వర (బాలాజీ) దేవస్థానం" పేరుపై తీసుకొనబడును.**

**: సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :**

**08655550004, 9324441541, 9870783177**
**9869164336, 09323377799**

**: ఇట్లు :**

**శ్రీ వేంకటేశ్వర (బాలాజి) దేవస్థానం, వర్లి, ముంబయి. (రజి.)**


Omsai
Consultant
• REAL ESTATE • LOANS • INSURANCE
Loans
Housing loans
Loan Against Property
Business Loans
Insurance
Life Insurance
General Insurance
Mediclaim
Land & Plots
Buying & Selling
(Korutla) A.P.
Properties
Commercial
Flats
Rooms
Shops
Buying
Selling &
Rental
నూతన సంవత్సర. సంక్రాంతి
గణతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు...
MAHENDER GUDLA : 97029 54995
9930664999
Shop No.1, Bldg.no.105, B.D.D. Chawls, S.S.Amrutwar marg, Worli, Mumbai - 400 018.
Phone : ● E-mail : omsai.gudla@gmail.com

## వచ్చే సంచికలో.....

యధాతథంగా ఆంధ్రమహాసభలో జరిగే వివిధ కార్యక్రమాలతో పాటు .. గత 80 ఏళ్ళుగా ముంబైతో తెలుగు చిత్రసీమకు ఉన్న అనుబంధాన్ని వివిధ కోణాల నుండి పరిశీలిస్తూ పాఠకుల్ని ఆశ్చర్య చకితుల్ని చేసే ఎన్నో అసమాన్య అగణిత, అద్భుత అంశాలతో మీ మనుసుల్ని దోచుకొనే విదంగా "దర్పణం" సర్వాంగసుందరంగా **జనవరి 2012** సంచిక త్వరలో మీ ముందుకు రాబోతుంది. ఔత్సాహికులైన రచయితలు, పాఠకులు, ప్రకటనకర్తలు గమనించ ప్రార్థన

**– సంపాదకులు**


# Free Yoga Classes

Conducted by

**Sri Ambica Yog Kutir, Thane**

**At Andhra Mahasabha & Gymkhana**

New Batches Started

Contact:
98216 28636 / 98701 06924 / 98927 30164


## శ్రద్ధాంజలి

మహాసభ జీవిత సభ్యులైన **శ్రీ తాటికొండ మోతీరాం** గారి తల్లి **శ్రీమతి తాటికొండ గంగుబాయి లక్ష్మన్** గారు(76) తేది 04.12.2011 ఆదివారం ఉదయం 6.00 గంటలకు స్వర్గస్తులైనందుకు చింతిస్తున్నాము.



**మరియు**



జీవిత సభ్యులైన **శ్రీ మార్గం రాజ్‌పాల్** గారి తండ్రి **శ్రీ మార్గం రాజారాం** గారు (78) తేది 03.01.2012 మంగళవారం ఉదయం 7.30 గంటలకు స్వర్గస్తులైనందుకు చింతిస్తున్నాము.

భగవంతుడు వారి ఆత్మకు శాంతి కల్గించాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఆంధ్ర మహాసభ ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేస్తున్నాము.

# మహిళా దర్పణం

## మనవి

గత మూడు నెలలుగా మహిళాదర్పణంలో వంటలు మహిళల ఆరోగ్యసూత్రాలు మహిళలపై ప్రత్యేక వ్యాసాలు ప్రచురిస్తున్నాము.

ఇహ నుండి మహిళల సృజనాత్మకతకు పదును పెట్టాలనే సదుద్దేశ్యంతో, మహిళలురాసి పంపిన వ్యాసాలు, వంట వార్పుల వేశేషాలు, మహిళా సమస్యలపై చర్చనీయాం శాలైన విషయాలు మొదలగు వాటినే ప్రచురించాలను కుంటున్నాము.

మహిళాదర్పణం పేరుతో మేమే ఆర్టికల్స్ రాయడం సమంజసంగా అనిపించనందున ఆ అవకాశాన్ని మహిళలకే వదిలేస్తున్నాం. వేరే శీర్షికలకై మీరు ఏం రాసినా అభ్యంతరం లేదు కానీ, మహిళా దర్పణానికి మాత్రం మహిళలకు సంబంధించిన అంశాలను మహిళలే రాయాలి. షాపింగ్, కుకింగ్, ఎదిగే ఆడపిల్లలు, పెండ్లి సమస్యలు, ఆరోగ్య సమస్యలు ముగ్గులు, అల్లికలు సమకాలీన సమాజంలో మహిళల పాత్ర, కుటుంబంలో మరియు సంసారంలో మహిళా ఇబ్బందులు, పరిష్కారాలు, సూచనలు ఇలా నిత్యజీవితంలో జరిగే ఏవైనా అంశాలు రాయవచ్చు.

మీ కలానికి పదును పెట్టే ఈ అవకాశాన్ని అందుకోండి..! రేపటి గొప్ప రచయిత్రి మీలో దాగి ఉండొచ్చు ! అన్వేషించండి!!

సంపాదకుడు

# TENDERS FOR CANTEEN OPERATORS

The Mahasabha Invites Applications for CANTEEN OPERATORS to provide Refreshments ( Vegetarian only) facilities in Mahasabha Premises, for the benefit of Mahasabha Members only.

The applications can be handed over at Mahasabha Office for further scrutiny & appointment to run the canteen facilities in Mahasabha Premises.

**PADMASHALI GRADUATES & STUDENTS ASSOCIATION (PGSA)(Regd.)**
- Networking padmashali's around the world for Community Development -
**పద్మశాలి గ్రాడ్యుయేట్స్ & స్టూడెంట్స్ అసోసియేషన్ (పి.జి.ఎస్.ఎ.)(రిజిస్టర్డ్)**
www.padmashali.org

*Organizing*

# Seminar *On*

# *"How to Score 90% & Above"*

# *In* SSC, HSC & MH-CET

In collaboration with "Ednexa Solutions"
& well known Counselor **Ms. Neeru Chheda** madam will speak on
**"How to overcome Examination Stress & Parents Role"**

**: Venue :**
**The Bombay Andhra Mahasabha & Gymkhana Hall,**
**Near Raja Shivaji Vidyalaya, Dadar (E), Mumbai.**
**Tel No. 24144377 / 24144388**

**Date**
**14th January, 2012**
**-:Time:-**
**4.00 pm sharp**

**Dear Parents/Students,**

As we all know, the Students undergo lot of stress during their examinations and they tend to commit silly mistakes which may affect their performance. In order to overcome such examination related stress, to know best practices during the examination, etc. we have organized the above seminar for the benefit of Students who are appearing for SSC, HSC & MH-CET examinations in 2012. We request Students to attend this Seminar with their Parents and take advantage of Tips/solutions provided by experts in this field education & Counseling.

For more information & Enrollment of your names for the Seminar please contact the following Office bearers:

| | | | | | |
|---|---|---|---|---|---|
| Dasha Chandrakanth | 9869158100 | Margam Mallesham | 9664731984 | Chilivery Mahendra | 9773671010 |
| Ganji Govardhan | 9909966335 | Adepu Srihari | 9869163898 | Ganji Venkateshwarlu | 9821456008 |
| Sabban Ramdas | 9370211578 | Kasturi Sudhakar | 9004499136 | Karnati Venkatesh | 9819215987 |
| Jilla Purushottam | 9920096301 | Dontha Shrinivas | 9892119393 | Mahesh Rikkamalle | 9821745730 |
| M. Chandrashekhar | 9619039860 | Vemula Satyanarayana | 9223338126 | Narayana Gajangi | 9869212199 |
| Goli Balaji | 9821288747 | RaghuKattekola | 9819741079 | Parelle Rajamahendra | 9892089128 |
| Mrs.Uma Chityala | 9987053227 | Oram Dattadri | 9869134321 | Ganji Harigovind | 9892467095 |
| Kailas Ekkaldevi | 9987111300 | Dussa Muralidhar | 9320503131 | Ch.Satyanarayana | 9223323806 |

**Pillamarapu Gangadhar**
President (M-9004039150)

**Jakkani Srinivas (SEO)**
Gen. Secretary (M-9819924944)

**Ponna Srinivas**
VP-Education(M-9769698090)

# Homeopathy {Sweet Pills of Life}

## WE TREAT MAN IN ILLNESS NOT ILLNESS IN MAN

Homoeopathy is a holistic science where human body is treated as a whole not a particular part or organ. When any disease occurs in body, it directly doesn't affect an organ or system because for any illness to take place in body prior the organ has to become weak. Any organ or tissue in the body doesn't become weak on its own there as to be a reason why a particular organ has become weak. When an individual faces problems, crisis or losses in life, then his vitality, vigor, dynamicity and immunity is hampered. It is the whole individual who is diseased. Then the body in order to save the whole transfers the disease to a particular organ or system.

Friends today there are many grave diseases like high blood pressure, diabetes and its complications, psychiatric illness, and neurological illnesses, hormonal complaints, ulcers, migraine, rheumatoid arthritis etc. in which allopathic science has means just to control them and we think that we have to live life long on these allopathic medicines. We give up thinking there is no cure for these illnesses but this is not true. There is a science i.e. Homoeopathy, which by its gentle and soothing effect can bring about a permanent cure in all illnesses and give you back your healthy state of life. Scope of homoeopathy is very vast it can help you in all illnesses right from common cold, respiratory complaints, gastro-intestinal complaints, skin complaints, heart complaints, kidney complaints, joint complaints to affectation of brain (central nervous system). You name the disease and homoeopathy has treatment for it. It is a science very safe when you practice it correctly and rightly i.e. predictive homoeopathy. Yes, homoeopathy is actually a predictive science where an homoeopath knows and expect what are the changes that will happen in a patient while treating them i.e. the pattern in which the improvement of patient should actually take place.

## DISAPPEARANCE OF SYMPTOMS DOESN'T MEAN CURE

Example if joint pains go away and Asthma or Vitiligo appears after a treatment it is wrong to think that the joint pains are cured. It is just that the disease has transferred from one organ to another. The pattern of improvement is described in Homoeopathy as " Hering's Law of Cure". If cure is not according to " Hering's Law " then there are chances of relapse of disease or there is suppression of your disease. Herings Law has been simplified by our very own "Dr. Prafull G. Vijayakar". He is a world renounced homoeopath. He is my "Homoeopathic Guru". His work and research in Homoeopathy and sound knowledge of human sciences has gained him enormous success, name and fame. His knowledge has entitled him with praises like "Lion of Homoeopathy", "Einstein of Homoeopathy". It is his knowledge of Miasmas & Herings law that has made me a confident Homoeopath, who can treat cases like paralysis, diabetic neuropathy, coronary blockages, chronic asthma etc. successfully. Homoeopathy is not an alternative science. It is a complete and full proof science. You can approach any Homoeopath at first hand for your complaints. Only the Homoeopath should have sound knowledge of "Herings Law" (i.e. Dr. Vijayakars chart of 7 layers of suppression) and you will definitely get good results.

I wish all the readers the Best of Life.


Homoeopathy for Complete Cure & Healthy Life
Clinic: Shri Shankar Bldg, Ground Floor, Shivaji Park,
Road no 5, near RajaRani Travels,
Mahim, Mumbai-400016.
Timing: Monday to Saturday from 7:30 to 9:30PM
Contact: 9967489752.

**Homoeopathically yours,**
**Dr. Bhooshan S Gundlapalli**
**B.H.M.S. Mumbai.**

# చరిత్రలో ఈ మాసం ప్రత్యేకతలు

## జనవరి

| తేదీ | సందర్భం | సంవత్సరం |
|---|---|---|
| 1. | ఆంగ్ల సంవత్సరాది | |
| 2 | మహాకవి శ్రీశ్రీ జయంతి | 1910 - 1983 |
| 3. | ఆదిబట్ల నారాయణ దాసు వర్ధంతి | 1864 - 1945 |
| 4. | లూయీ బ్రెయిలీ జయంతి | 1809 - 1852 |
| 6. | త్యాగరాజ స్వామి వర్ధంతి | 1767 - 1847 |
| 9. | ప్రవాస భారతీయుల దినోత్సవం | 2003 నుండి |
| 10. | లాల్‌బహదూర్ శాస్త్రి వర్ధంతి | 1904 - 1966 |
| 12. | డా॥ యల్లాప్రగడ సుబ్బారావు జయంతి | 1895 - 1948 |
| 12. | స్వామి వివేకానంద జయంతి | 1863 - 1902 |
| 15. | త్రిపురనేని రామస్వామి చౌదరి జయంతి | 1887 - 1943 |
| 16. | కోడి రామూర్తి నాయుడు వర్ధంతి | 1885 - 1942 |
| 18. | నందమూరి తారక రామారావు వర్ధంతి | 1923 - 1996 |
| 22. | మాడపాటి హనుమంతరావు జయంతి | 1885 - 1970 |
| 22. | స్వామి రామానంద తీర్థ వర్ధంతి | 1903 - 1972 |
| 23. | నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి | 1897 - 1945 |
| 24. | జాతీయ గీతాన్ని ఆమోదించిన రోజు | 1950 నుండి |
| 26. | గణతంత్ర దినోత్సవం | 1950 నుండి |
| 27. | లాలా లజపతిరాయ్ జయంతి | 1865 - 1928 |
| 30. | మహాత్మా గాంధీ వర్ధంతి | 1869 - 1948 |

## ఫిబ్రవరి

| తేదీ | సందర్భం | సంవత్సరం |
|---|---|---|
| 4. | క్యాన్సర్ నిర్మూలనా దినం | |
| 5 | షేక్ నాజర్ (బుర్ర కథ) జయంతి | 1920 - 1997 |
| 6. | శ్యామశాస్త్రి (వాగ్గేయకారుడు) వర్ధంతి | 1763 - 1827 |
| 7. | వేటూరి ప్రభాకర శాస్త్రి జయంతి | 1880 - 1950 |
| 8. | బళ్ళారి రాఘవ (రంగస్థలం) జయంతి | 1880 - 1946 |
| 11. | థామస్ ఆల్వా ఎడిసన్ జన్మదినం | 1847 - 1931 |
| 11. | ఘంటసాల వేంకటేశ్వర రావు వర్ధంతి | 1922 - 1974 |
| 12. | అబ్రహామ్ లింకన్ జయంతి | 1879 - 1949 |
| 14. | దామోదరం సంజీవయ్య జయంతి | 1921 - 1972 |
| 15. | స్వామి దయానంద సరస్వతి జయంతి | 1824 - 1883 |
| 16. | నార్ల వెంకటేశ్వరరావు వర్ధంతి | 1908 - 1985 |
| 18. | శ్రీరామకృష్ణ పరమహంస జననం | 1836 - 1886 |
| 19. | ఛత్రపతి శివాజీ జయంతి | 1630 - 1680 |
| 20. | జ్యోతిరావు పూలే జయంతి | 1827 - 1890 |
| 21. | అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం | 1999 - నుండి |
| 21. | స్థానం నరసింహారావు వర్ధంతి | 1902 - 1971 |
| 22. | బెడెన్ సొనెల్ (స్కౌట్) జయంతి | 1857 - 1941 |
| 24. | కట్టమంచి రామలింగారెడ్డి వర్ధంతి | 1880 - 1951 |
| 27. | చంద్రశేఖర్ ఆజాద్ ఆత్మాహుతి దినం | 1906 - 1931 |
| 29. | మొరార్జీ దేశాయ్ జయంతి | 1896 - 1905 |

### డియర్ మెంబర్స్



**"దర్పణం" పట్ల మీ అభిమానాన్ని కవితలు, కథల పట్ల మీ అభిప్రాయాలను మాకు తరచుగా ఉత్తరాలు, లేదా ఎస్ఎమ్ఎస్ ద్వార తెలియజేస్తూ మీ ఉత్తమాభిరుచిని వ్యక్తం చేస్తున్న విధానం మా కెంతో ఆనందం కలిగిస్తోంది. మీ అభిప్రాయాలకు ప్రతిబింబంలా "దర్పణం" తీర్చిదిద్దుతామని హామి ఇస్తున్నాము. దర్పణం' గురించి మీ అభిప్రాయాలు రాయండి.**

**మీ**
**సంపాదకులు**

### సభ్యులకు మనవి

- ✡ మీ చిరునామా గానీ, ఫోన్ నెంబర్ గానీ మారితే రాసి పంపండి.
- ✡ కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న కథలు ఇంట్లాంటివి రాసి పంపండి.
- ✡ సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్య మున్నగు రంగాల్లో ఏదేని అవార్డు రివార్డు పొందినట్లయితే మాకు తెలుపండి.... ప్రచురిస్తాం.
- ✡ రచనలు తమ స్వంతమని హామీ పత్రం జతచేయండి. ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. ఉత్తర ప్రత్యుత్తురాలకు, వాద వివాదాలకు తావు లేదు.
- ✡ పెండ్లిరోజులు, పుట్టిన రోజుల వివరాలు తెలుపండి.

# పాలసీ దారులకు మరియు శ్రేయోభిలాషులకు
# “2012” నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.....




# శుభాభినందనలు

మా ఆత్మీయ మిత్రులు, దాదర్ శాఖలో నం. 1 ఏజంట్ గా పేరు గాంచిన ‘శ్రీ పిల్లమారపు గంగాధర్” గారు అమెరికాలో జరగబోయే ప్రతిష్టాత్మకమైన “మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ (MDRT) HATRIK (వరుసగా మూడు సంవత్సరములు) సమావేశంలో పాల్గొనేందుకు అధికారిక అత పొందినందుకు జీవితబీమ దాదర్ శాఖ ఏజంట్స్ మిత్ర బృందం తరపున ఆయనకు హృదయపూర్వ శుభాభినందనలు తెలుపతున్నాము.గత 13 సంవత్సరాలుగా బీమా రంగంలో ఉంటూ, అసంఖ్యాక పాలసీదారులకు ఎంతో విలుపైన సేవలందిస్తూ, తెలుగు ప్రజల తలలో నాలుకగా ఉంటూ, సకాలంలో బీమ క్లెయిమ్‌లు జరిగేట్లు చూస్తూ, వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, సేవే పరమధర్మంగా వ్యవహరిస్తూ, బీమా రంగంలో అంచెలంచెలుగా ఎదిగి ఈ నాడు ఎమ్‌డీఆర్‌టీ లో పాల్గొనేందుకు అర్హత పొందిన మా ‘పీజీ గంగాధర్’ భవిష్యత్తులో మపెన్నో ఉన్నత శిఖారాలు అధిరోహించి మా సంస్థకు తెలుగు ప్రదలకు గర్వకారణంగా నిలవాలని మనసారా ఆకాంక్షింస్తున్నాం

- జీవిత బీమ ఏజంట్స్ మిత్రబృందం - దాదర్ శాఖ

LIC

PG
INVESTMENT SHOP

**Car Insurance**

All types of Two Wheeler & Four Wheeler



**Term Insurance & Pension Plans**

- Low Premium High Risk Cover
- Enjoy your Life time pension




**Child Plans**

- Education
- Marriage
- Gift Life Long Money Back



**Mediclaim Policy**

- Some one Pays your Hospital Cost



**Tax Plan & Returns**

- How to Save Tax !
- Salary Returns &
- Business Returns





**A.V. NAGESWARA RAO**
**PRO - Shriram Chits (M) Ltd.**
*anr28@rediffmail.com*
Mob.: 98334 34572 / 9172523872



మీ విశ్వసనీయమైన ఆర్థిక
నేస్తం-నేటికీ, ఏనాటికీ!

## శ్రీరామ్ చిట్స్

శ్రీరామ్ చిట్స్ (మహారాష్ట్ర) లిమిటెడ్,
418-419, బిజోలా కాంప్లెక్స్ సుమన్ నగర్ ఎదురుగా,
సియోన్-ట్రాంబే రోడ్, చెంబూర్ ఈస్ట్, ముంబయి-71.
ఫోన్ : +91 22 42680800-99

శ్రేయోభిలాషులకు

"2012" నూతన సంవత్సర

మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.....

## Shriram Chits

Empowering People Through Prosperity

- Chit Funds
- Deposits
- Life Insurance
- General Insurance
- Personal Loans
- S.M.E. Loans
- Loans Against property
- Gold Loan
- Loan For Gold Purchase



**Shriram Chits (Maharashtra) Ltd.,**
418-419, Bezzola Complex,Opp. Suman Nagar,
Sion-Trombay Road,Chembur (E), Mumbai - 400 071
Tel.: 42680800 - 99 Fax: 42680822